# THIPPINENI RAMADASAPPA NAIDU

Senior Freelance Journalist & Writer
President , Legal Services Rights Protection
Chairman , MASDMSCS Ltd. (Regd.No.MSCS/CR/1273/2017)
President , All India Farmers Welfare Association,
(Regd.No.S/233/Distt.South 2017)
President, Modi Fans Association.
Former Media Incharge, Andhra Pradesh Bar Council
Former Publicity Member, Telangana Human Rights Commission.

# 15/A, 3-4-757/22, APHB Building,
Near Raghavendra Swamy Temple,
Barkatpura, Hyderabad,
Telangana - 500 027.
Mobile : 8498055695 (only SMS)
**ramadasappanaidu@gmail.com**
**legalservices300@gmail.com**


హైదరాబాద్
10–08–2022

**గౌరవనీయులైన హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జాయింట్ డైరెక్టర్ (ఇంటెలిజెన్స్) గారికి నమస్కారం.**

విషయం : చికోటి ప్రవీణ్‌తో సంబంధమున్న కిందివారిని కూడా అరెస్ట్ చేయుట గురించి.

× × ×

సార్ ! ఇటీవల తమరు హైదరాబాద్‌కు చెందిన చికోటి ప్రవీణ్ మీద కేసు రిజిస్టర్ చేసి విచారిస్తుండడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఇతనికి అనేకమంది తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలతోపాటు ఇతర ప్రముఖులతో సంబంధాలు వున్న విషయాలు రోజుకొకటి బయటపడుతున్నాయి. మా **ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్**కు కల్వకుర్తి ఎమ్మెల్యే జి.జైపాల్ యాదవ్ గౌరవ సలహాదారులుగా, వారి అల్లుడు ప్రసాద్ కొన్ని రోజులు సొసైటీకి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా కొనసాగారు. జైపాల్ యాదవ్ కుమార్తె జి.జ్యోతి కొన్ని రోజులు రీజనల్ మేనేజర్‌గా ఆ తరువాత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా కొనసాగారు. జైపాల్ యాదవ్‌తో పాటు అతని స్నేహితులైన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బంధువులైన మైహోమ్, టీవీ9 సంస్థల అధినేత జూపల్లి రామేశ్వరరావును, మానవహక్కుల కమీషన్ మెంబర్ ఎన్.ఆనందరావులు ఏడాదిన్నర కిందట చికోటి ప్రవీణ్‌ను తీసుకొచ్చి నాకు పరిచయం చేశారు. ప్రవీణ్‌తో సొసైటీ నిబంధనల మేరకు లావాదేవీలు జరిపాము. మా సొసైటీని బ్యాంక్‌గా మార్చడానికి రిజర్వ్ బ్యాంక్‌కు వంద కోట్లు డిపాజిట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాము. జైపాల్ యాదవ్‌గారు భరోసా ఇవ్వడంతో పాటు వారి కుమార్తె ష్యూరిటీగా సంతకం పెట్టడంతో ఈ వంద కోట్లలో 50 కోట్లు ప్రవీణ్ దగ్గర, 30 కోట్లు జూపల్లి రామేశ్వరరావు దగ్గర, పది పది కోట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్ దగ్గర వుంచాము. పైన తెలిపిన వారి దగ్గరున్న నూట యాభై కోట్ల బ్లాక్‌మనీని సొసైటీ అకౌంట్లో వేసుకొని వైట్ రూపంలో మార్చి మా వంద కోట్లను తీసుకోవాలని కోరారు. ఇందుకు నేను అంగీకరించలేదు. ఆ తరువాత ప్రవీణ్‌కు ఈ ఎమ్మెల్యేలకు సంబంధించిన కొన్ని లావాదేవీల డాక్యుమెంట్లు నా దగ్గర వుంచి వెళ్లారు. వీటిని హైదరాబాద్ నగరం నడిబొడ్డున వున్న బాగ్‌లింగంపల్లిలోని నా ఫ్లాట్ (ఫ్లాట్ నెం.10, ఎం.ఐ.జి.–2 బ్లాక్, ఎపిహెచ్‌బి బిల్డింగ్)లో కొన్ని, మా నల్లకుంట సెంట్రల్ కార్యాలయంనందు దాచాము. పై ప్రముఖుల మాటలు విననందుకు వారితోపాటు మా సొసైటీ సొమ్ము పది లక్షలు మెక్కిన మానవహక్కుల కమీషన్ ఛైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య, 20 లక్షలు మెక్కిన రిటైర్డ్ హైకోర్ట్ జడ్జీ జస్టిస్ బి.చంద్రకుమార్, ఓస్థాయి సొమ్ము మెక్కిన తెలంగాణ బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ జరిపిన కుట్రలో భాగంగా నల్లకుంట సీఐ మొగిలిచెర్ల రవి, కాచిగూడ సీఐ హబీబుల్లాఖాన్, కాచిగూడ ఏసీపి ఆకుల శ్రీనివాస్, చిక్కడపల్లి ఏసీపి సి.హెచ్.శ్రీధర్, చిక్కడపల్లి సీఐ శివశంకర్, ఎస్.ఐ. సి.హెచ్.శ్రీనివాసుల రెడ్డి, బంజారాహిల్స్ ఎస్.ఐ. కె.రామిరెడ్డి, కాచిగూడ రిటైర్డ్ ఏసీపి ఎస్.సుధాకర్‌లు నల్లకుంట బర్కత్‌పుర కార్యాలయాలను 28–10–2021న సీజ్ చేశారు. ఈ కార్యాలయాలనందు వున్న పై ప్రముఖుల డాక్యుమెంట్లను పోలీసులు దొంగలించారు. ఆ తరువాత నా కుటుంబ సభ్యులతో నేను వేరే చోట వున్నప్పుడు 09–11–2021న అర్ధరాత్రి బాగ్‌లింగంపల్లిలోని నా ఫ్లాట్‌లోకి స్థానిక రౌడీలు, దొంగలు అయిన మెగా వైన్స్ యజమాని ఎన్.సత్యనారాయణమూర్తి గ్యాంగ్‌తో పాటు మా సొసైటీకి వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన కె.నర్సింహ్మాలను పై పోలీసులు తాళాలు పగులగొట్టించి లోపలికి పంపించి అందులోని చికోటి ప్రవీణ్‌కు చెందిన డాక్యుమెంట్స్‌ను, ఇతర ప్రముఖుల డాక్యుమెంట్స్‌ను దొంగలించారు. నర్సింహ్మా దంపతులను నా స్వంత ఫ్లాట్‌లో పోలీసులే కాపురం పెట్టించారు. అయినా... ఈ ఎమ్మెల్యేలకు, చికోటి ప్రవీణ్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు నా దగ్గర మరికొన్ని వున్నాయి. వీటిని ముందు జాగ్రత్తగా వేరే చోట దాచిపెట్టాను. జైపాల్ యాదవ్‌కు అధికారం వుండడంతో మొత్తం 20 మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను, సి.ఇ.ఓ. వెంకటేశ్వర్లును, మరో వైస్ ఛైర్మన్ వి.చంద్రశేఖర్‌ను, ఏడు మంది జోనల్ మేనేజర్లను ఇంకా మరికొంతమంది అవినీతి ఉద్యోగులను కూడగట్టుకొని మొత్తం తప్పును, నెపాన్ని ఛైర్మన్‌గా నా మీదనే వేశారు. ప్రవీణ్‌కు ఆంధ్రప్రదేశ్‌నందలి ఏ.పి.ఐ.ఐ.సి. ఎం.డి. జె.వి.ఎన్.సుబ్రహ్మణ్యం, డీజీఎం శ్రీనివాస్‌రెడ్డి, సీజీఎం. ఎఫ్.సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుదర్శన్‌బాబులు కూడా చేయతనిస్తున్నారు. ఈ పిటీషన్‌లో నేను తెలిపిన వీరందరి మీద కూడా కేసు రిజిస్టర్ చేపించి విచారించాలని తమను కోరడమైనది. నన్ను విచారించే సమయంలో ఇందుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు, ఇతరత్రా ఆధారాలు తమకు చూపించగలను.

<u>**నోట్ :**</u> నల్లకుంట కార్యాలయంనుంచి సొసైటీ సొమ్ము కోటి రూపాయలు, బాగ్‌లింగంపల్లి ఫ్లాట్‌నందు నా వ్యక్తిగత సొమ్ము ఐదు లక్షలు పై పోలీసులు, దొంగలు దొంగలించారు.

భవదీయ



**తిప్పినేని రామదాసప్పనాయుడు**